క్లుప్తంగా

వైఎస్సార్ సీపీకి చైతన్య వేదిక మద్దతు



ఎమ్మెల్యే కేపీతో పుష్పరాజ్

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో పట్టణానికి చెందిన చైతన్య వేదిక అధ్యక్షుడు ఎస్‌పీడీ పుష్పరాజ్ కలిసి చైతన్య వేదిక సంస్థ వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జగనన్నను తిరిగి సీఎంను చేసుకునేందుకు కృషి చేస్తోందన్నారు. కేపీ నాగార్జునరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు గుల్లా రామకృష్ణారెడ్డి, కొండా తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష



ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: సంక్షేమ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష అని వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని 2వ వార్డు రాజాగనర్, జగనన్న కాలనీ, గణేష్‌నగర్, నరసింహస్వామి మెట్ల వద్ద శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, ఎమ్మెల్యే సోదరి పద్మ, వైస్ చైర్మన్ కాతా దీపికా, కౌన్సిలర్లు దేమా చౌడేశ్వరి, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, కంచిపల్లె సర్పంచి సమాధుల వెంకట రాజమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు నంద్యాల బాలసుబ్రహ్మణ్యం యాదవ్, దేమా శ్రీరాములు యాదవ్, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గుల్లా రామకృష్ణారెడ్డి, బాదం గోపాల్, కావేటి ఈశ్వర్‌నాయుడు, పోలేపల్లె శివ, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సూరేపల్లె రామకృష్ణ, గర్రె వెంకట సుబ్బారావు, పాల్‌ప్రతాప్, బాలచెన్నయ్య, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, పాలుగుళ్ల అనసూయ, సునీల్‌రెడ్డి, అపర్ణరెడ్డి, మైనార్టీ నాయకులు గఫూర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 35 కుటుంబాలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో తాటిపర్తి

యర్రగొండపాలెం: పుల్లలచెరువు మండలం శతకోడులో టీడీపీకి చెందిన 35 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కర్ల సుధాకర్, కర్ల వెంకయ్య, కర్ల ముసలయ్య, కర్ల దానియేలు, కర్ల రమేష్, కర్ల బసవయ్య, తుడిమెల పెద్ద రత్తయ్య, తుడిమెల చిన్న రత్తయ్య, కర్ల సురేష్, కర్ల చిన్న ఏసు, కర్ల మరియదాసు, కర్ల మరియబాబు, కర్ల ప్రభుదాసు, బీరెల్ల చిన్న దానయ్య, కర్ల పెద్ద పిచ్చయ్య, కర్ల పెద్ద మోసయ్య, కర్ల చిన్న మోసయ్య, బీరెల్ల బాబు, కంచిపోగు చనిన వెంకటేశ్వర్లు కుటుంబాలతో పాటు మరి కొంతమంది వైఎస్సార్ సీపీలో చేరారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు నినాదాలు చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు ఏసోబు, టి.సత్యనారాయణరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు, రావూరి సుబ్బారావు, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలినేనితో మైనార్టీ నేత ఉస్మాన్ భేటీ



ఎమ్మెల్యే బాలినేనితో ఉస్మాన్

మార్కాపురం: ఇటీవల సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన మైనార్టీ నాయకుడు ఉస్మాన్ శుక్రవారం ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని బాలినేని సూచించినట్లు ఉస్మాన్ పేర్కొన్నారు.

దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

- ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి



దొనకొండ సభలో మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పక్కన డాక్టర్ బూచేపల్లి, వెంకాయమ్మ

దొనకొండ: పశ్చిమ ప్రకాశంలోని దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలించేందుకు తమ వంతు కృషి చేస్తామని, ప్రజా సేవకే తన జీవితం అంకితమని, వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డి దగ్గర నుంచి 36 ఏళ్ల వైఎస్ కుటుంబంతో ఉన్నానని, నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనను ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలతో పరిచయ సమ్మేళనం సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు. తొలుత స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుంచి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలు, కార్యకర్తలు పూలమాలలతో వారికి ఘన స్వాగతం పలికారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ తన చిన్న నాటి నుంచే వైఎస్సార్ కుటుంబంతో తిరిగానని, మాట ఇస్తే నిలబడే వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డిని నమ్ముకున్నానన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చారని గుర్తు చేశారు. తండ్రి ఆశయాలు నెరవేర్చిన తనయుడు జగనన్న అని, అలాంటి వ్యక్తిని మనం మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే పేద, బడుగు, బలహీన వర్గాలకు యథావిధిగా సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి పేద ప్రజలకు సాయం చేయడమే తెలుసని చెఆప్పరు. దర్శి ప్రజలకు తమ కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం పరిచయ కార్యక్రమానికి మండుటెండలో తరలి రావడం గర్వకారణమని, చెవిరెడ్డి భాస్కరరెడ్డి మంచి వ్యక్తి అని, అలాంటి వ్యక్తిని జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా కేటాయించటం మన ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు. బూచేపల్లి కుటుంబం లోకల్, గొట్టిపాటి కుటుంబం నాన్ లోకల్ అన్నారు. ఆమె దర్శి ప్రాంతంలో 100 పడకల హాస్పటల్ నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్, రాచగొర్ల మహేష్, వజ్రగిరి రాణి సోలోమన్, యద్దనపూడి జాన్ ప్రకాష్, మిండాల మంగమ్మ, దేవండ్ల వెంకట సుబ్బయ్య, బాపనపల్లి శ్రీను, యామన బాలిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, భీమిని వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గుంటు అమ్మాజీ అజయ్, తాల్లూరి లక్ష్మీనగేష్, షేక్ గఫార్, దొండపాటి శ్రీనివాసులు, ఎం.ఆంటో బాబు, కన్నెధార వెంకట సుబ్బయ్య, వీరపనేని చెన్నయ్య, ఇమ్రాన్‌ఖాన్, పాతకోట కోటిరెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, బత్తుల వెంకట సుబ్బయ్య, వెన్నపూస చెంచిరెడ్డి, ముడమంచు కృష్ణమూర్తి, గుమ్మా కృష్ణమూర్తి, పత్తికొండ వెంకట సుబ్బయ్య, ఎబ్బిలి ఎర్రయ్య, తమ్మనేని సుబ్బారెడ్డి, జొన్నకూటి సుబ్బారెడ్డి, ఎస్‌పీ శ్రీనివాసులు, ముజాయిద్, చీరాల ఇశ్రాయేల్, గొంగటి పోలిరెడ్డి, కాలూరి అజయ్ రమణ, గుమ్మా ఆదినారాయణ, డి.ఇస్మాయేల్, వల్లపునేని వీరయ్యచౌదరి, గుడిపాటి నాసరయ్య, డోలా చంద్రశేఖర్, సైరాబాను, మూల విసాల సుబ్బారావు, పాన్నెబోయిన మూర్తెయ్య పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు



పెద్దనాగులవరంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అన్నా, పక్కన జంకె

మార్కాపురం/మార్కాపురం రూరల్: రాష్ట్రంలో గత 59 నెలలుగా సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోమారు దీవించాలని ఆ పార్టీ మార్కాపురం అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని 27వ వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం, నికరంపల్లి, జమ్మనపల్లి గ్రామాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డితో కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ.. మార్కాపురంలోనే నివాసం ఉంటున్న తనకు ఇక్కడి ప్రజలు, నాయకులతో ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలకు సేవ చేసేందుకు అవకాశమివ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వైఎస్ జగన్ సహకారంతో మార్కాపురంలో మెడికల్ కాలేజీ త్వరలోనే అందుబాటులోకి రానుందని, తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందని వివరించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వలంటీర్లపై టీడీపీ నాయకులు విమర్శలు చేయడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మార్కాపురం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కొట్టె నగేష్, చాటకొండ చంద్ర, హర్షిత, వనజాక్షి, దొడ్డ భాగ్యలక్ష్మి, కరీముల్లా, షెక్షావలి, సిరాజ్, ఏఎంసీ డైరెక్టర్లు డాక్టర్ మగ్బుల్ బాషా, పీఎల్‌పీ యాదవ్, ఊటుకూరి సురేష్, దాసరి వెంకటేశ్వర్లు, బట్టగిరి తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రంగారెడ్డి, బీసీ నాయకులు నాగరాజప్పగౌడ్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పి.బాలసుబ్బారావు, గుంటక వెంకటరెడ్డి, డాక్టర్ సత్తార్, రూరల్ మండలంలో ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మంగమూరి పోలయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, సర్పంచ్ ఓర్సు రమణయ్య, మండల పార్టీ కన్వీనర్ పొందుగుల శ్రీనివాసులరెడ్డి, మండల కోఆప్షన్ మెంబరు షేక్ రఫీ, షేక్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ లోకి చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో ఆయన నివాస గృహంలో శుక్రవారం మండలంలోని నల్లగట్ల గ్రామానికి చెందిన శీలం రంగనాథ్‌రెడ్డి, కందుకూరి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన ముక్కెర మధుసూదనరెడ్డిల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల నుంచి 20 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, బి.ఓబులరావు యాదవ్, సీఆర్ మురళి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎడ్ల పోటీల్లో సత్తాచాటిన తెలంగాణ ఎడ్లు



పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

గిద్దలూరు రూరల్: మండలంలోని కె.ఎస్.పల్లెలో పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో హైదరబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ఎస్ఎస్ బుల్స్ సజ్జా హాస్య చౌదరి ఎడ్లు బండను 2847 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి కింద రూ.1.20.000, నంద్యాల జిల్లా పెద్దకొట్టాల కేశవరెడ్డి ఎడ్లు 2789 అడుగులు లాగి ద్వితీయ బహుమతి రూ.100000, వైఎస్సార్ జిల్లా చౌటుపల్లెకు చెందిన మార్తాల చంద్ర ఓబుల్‌రెడ్డి ఎడ్లు 2735 అడుగులు, 2644 అడుగుల దూరం బండను లాగి మూడో బహుమతి కింద రూ.80 వేలు, నాలుగో బహుమతి కింద రూ.60 వేలు దక్కించుకున్నాయి. కృష్ణా జిల్లా మేకా కృష్ణమోహన్ ఎడ్లు 2427 అడుగులు లాగి 5 బహుమతి కింద రూ.40 వేలు, గుంటూరు జిల్లా తిష్ణగ్నరెడ్డికి చెందిన ఎడ్లు 2173 అడుగులు లాగి ఆరో బహుమతి కింద రూ. 30 వేలు, వైఎస్సార్ జిల్లా బాలుగారిపల్లె ఇందిరెడ్డి రమణారెడ్డికి చెందిన ఎడ్లు 2114 అడుగులు లాగి 7వ బహుమతి కింద రూ.20 వేలు, ప్రకాశం జిల్లా బల్లికురువ పావులూరి వీరస్వామి చౌదరికి చెందిన ఎడ్లు 1935 అడుగులు లాగి 8వ బహుమతి కింది రూ.10 వేలు దక్కించుకున్నాయి. పోటీల్లో మొత్తం 11 కాండ్ల ఎడ్లు పాల్గొన్నాయి. పోటీలను వైఎస్సార్ సీపీ నాయకుడు అంబటి బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, నర్రాల లక్ష్మీరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు.

దేశానికే ఆదర్శంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

- ఆ పార్టీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కొమరోలు: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని అల్లినగరం, బ్రాహ్మణపల్లె, రెడ్డిచెర్ల, సూరవారిపల్లె, బాదినేనిపల్లె, పుల్లారెడ్డిపల్లె, చింతలపల్లె గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత గ్రామాల్లో కేపీ నాగార్జునరెడ్డికి మహిళలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలను అర్హులైన పేదలందరికీ అందించాలనే లక్ష్యంతో, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు వెళ్లాలనే ఉద్దేశంతో గ్రామ వలంటీర్ల వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను నెలకొల్పి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల కోసం శంకుస్థాపన చేసి ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్టును ఎంతో మంది ముఖ్యమంత్రులు, ప్రభుత్వాలు మారినా ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారని గుర్తు చేశారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ వెంకటనాయుడు, సర్పంచ్‌లు రామలక్ష్మమ్మ, రమణమ్మ, బంగారు రత్నాలు, రమాదేవి, కాశమ్మ, జయరామిరెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు నిర్మల, కామూరి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, నాయకులు ఎదురు శ్రీనివాసరెడ్డి, రామనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, బాదం గోపాల్, అలెగ్జాండర్, పాండురంగారెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

పేదల పక్షపాతి వైఎస్ జగన్

- వడ్డెరలను గుర్తించింది వైఎస్సార్ సీపీయే
- ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్



వడ్డెరల ఆత్మీయ సదస్సులో మాట్లాడుతున్న తాటిపర్తి, పక్కన వడ్డెర సంఘ ప్రముఖులు

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, వారి అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని నేరుగా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకొని వెళ్లిన ఘనత జగనన్నకే దక్కుతోందని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో వైఎస్సార్ సీపీ సేవాదళ్ విభాగం జిల్లా కార్యదర్శి అలుగు లక్ష్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వడ్డెర వడియరాజుల ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడారు. వడ్డెర సామాజిక వర్గం పడుతున్న కష్టాలను ఆ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి గుర్తించి వారి అభ్యున్నతికి పాటు పడ్డారని గుర్తు చేశారు. వైఎస్సార్ తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డెరలను రాజకీయంగా ఎదిగేందుకు చర్యలు తీసుకున్నారని, 2019లో జరిగిన ఎన్నికల్లో చంద్రగిరి ఏసురత్నానికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని, ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయినా ఆసియా ఖండంలో అతిపెద్ద మార్కెట్ యార్డ్ గుంటూరు మిర్చి యార్డుకు రెండు పర్యాయాలు చైర్మన్‌గా చేశారని, అంతేకాకుండా ఏసురత్నానికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి వడ్డెరలను గౌరవించిన ఘనత జగనన్నకే దక్కుతోందన్నారు. తెలుగు దొంగల పార్టీ రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకుందని, ఆ పార్టీ నాయకుడు చంద్రబాబు వడ్డెరలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నాడని విమర్శించారు.

వడ్డెరలను రాజులుగా తీర్చిదిద్దిన ఘనత జగనన్నదే

జగనన్న వడ్డెరలను రాజులుగా తీర్చిదిద్దుతున్నారని, ఇప్పుడు తాము వడియరాజులుగా ఘనంగా చెప్పుకునే స్థాయికి తీసుకొచ్చారని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల రేవతి అన్నారు. వైఎస్సార్ వడ్డెరలను ఎస్టీల జాబితాలో చేర్పించేందుకు కృషి చేశారని, ఆ నాటి పరిస్థితుల కారణంగా వచ్చిన ప్రభుత్వాలు తమను విస్మరించాయని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆత్మీయ సదస్సులో రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు వేముల బేబిరాణి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, వడ్డెర సంఘ జాతీయ అధ్యక్షుడు తన్నీరు ధర్మరాజు, రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు ఆంజనేయులు, ఆ సామాజిక వర్గ వివిధ విభాగాల నాయకులు పల్లపు శ్రీనివాసులు, ఓర్సు వెంకటేశ్వర్లు, ఈర్ల నారాయణ, వేముల లక్ష్మణ్, అలుగుల రత్నరాజు, ఓర్సు ఏడుకొండలు, బత్తల నాగేశ్వరరావు, వేముల శివ పాల్గొన్నారు.

కాపు బలిజ సంక్షేమ సేన అధ్యక్షుడిగా శ్రీనివాస ప్రసాద్



డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్

కంభం (బేస్తవారిపేట): కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల బలిజ సంఘ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్‌ను జిల్లా కాపు, బలిజ సంక్షేమ సేన అధ్యక్షుడిగా నియమితులయ్యారు. పాలకొల్లులో జరిగిన సంక్షేమ సేన రాష్ట్ర కార్యవర్గ కమిటీ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఉండి కులాలకు అతీతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన గ్రేటర్ రాయలసీమ ఇన్‌చార్జి రాజేంద్రప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కురిచేడులో మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి, పక్కన ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, వెంకాయమ్మ, టీజేఆర్

మీలో ఒకడిగా ఉంటా.. ఆదరించండి!

- వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

కురిచేడు: మీలో ఒకడిగా ఉండి దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆ పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు శాసనసభ్యుడు టీజేఆర్ సుధాకర్‌బాబుతో కలిసి మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరిలో తనను ఒకడిగా చేర్చుకున్నందుకు అభినందనలు తెలిపారు. చంద్రబాబు పాలనలో 80 కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని, ప్రతి కార్యకర్త కష్టం తనకు తెలుసన్నారు. వ్యాపారం కాపాడుకోవడం కోసం, పరిశ్రమలు పెంచుకోవడానికి, ఆదాయ మార్గాన్ని పెంచుకునేందుకు పదవిని అడ్డు పెట్టుకోనన్నారు. పొదిలిలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకుని జిల్లాను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఎన్నికల అనంతరం సాగర్ కాలువపై లిఫ్ట్ ఇరిగేషన్‌లు మంజూరు చేయించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పర్యటన సందర్భంగా ఆయనకు ఈ ప్రాంతం గురించి వివరించి హామీ తీసుకున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలే లక్ష్యంగా చిరకాలంగా పనిచేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలు ఈ నియోజకవర్గంలో పోటీ చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబు పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనరు వైవీ సుబ్బయ్య, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనరు షేక్ సైదా, వైస్ ఎంపీపీ అన్నెం అరుణ, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, దర్శి ఏఎంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, మజీ వైస్ చైర్మన్ కె. నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు, మండల మహిళా విభాగం కన్వీనర్ ఇందూరి పద్మ, సొసైటి ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, మాజీ ప్రెసిడెంట్లు మర్రి సుబ్రహ్మణ్యం, గోగులమూడి లింగారెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు బుల్లం వెంకట నర్సయ్య, ఆవుల లక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్‌లు కాసు భాస్కరరెడ్డి, బొమ్మనబోయిన మహేష్, ఎం.నాగేశ్వరరావు, బి. గోవిందు, వీరగంధం కోటయ్య, నుసుం ప్రతాపరెడ్డి, నారు శ్రీనివాస రెడ్డి, పోతిరెడ్డి వెంకట రామిరెడ్డి, నుసుం గోవింద రెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, వెంకట రమణ, బెల్లం చంద్రశేఖరరావు, సాంబయ్య, పాతకోట వెంకట రెడ్డి, పునుగుపాటి పెద్దయ్య, పోలెబోయిన పెద్దయ్య పాల్గొన్నారు.

ఎంపీ అంటే సేవకుడని నిరూపిస్తా

- చెవిరెడ్డి భాస్కరరెడ్డి



చెవిరెడ్డి, శివప్రసాదరెడ్డి, వెంకాయమ్మలను సన్మానిస్తున్న ముండ్లమూరు నాయకులు

ముండ్లమూరు: ఎంపీ పదవి అంటే వ్యాపారం కోసం కాకుండా ప్రజలకు సేవకుడని నిరూపిస్తానని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి ముండ్లమూరులో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీ పదవిని అడ్డు పెట్టుకుని వ్యాపారాలు చేయబోనని, ఆ పదవితో ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటానని చెప్పారు. జెండాలు కట్టి మోసే స్థాయి నుంచి నేడు ఎంపీ అభ్యర్థి స్థాయికి రాగలిగానంటే వైఎస్ కుటుంబంతో మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవమే కారణమన్నారు. దర్శిలో నమ్మే ప్రజల మధ్య పనిచేయటం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. పార్టీని నమ్ముకుని పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దర్శి ప్రాంత వాసులు చూపించే అభిమానం, ఆప్యాయత, ప్రేమ ఎన్నటికీ మరవలేనన్నారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ 20 ఏళ్లుగా బీవీఎస్ఆర్ ట్రస్టు ద్వారా దర్శి పారంత అభివృద్ధిలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. తమ కుటుంబంపై అభిమానంతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయం కోసమే తమ కుటుంబం పనిచేస్తోందన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, టీజేఆర్ సుధాకర్‌లు తనకు దేవుడిచ్చిన ఇద్దరు కుమారులని తెలిపారు. టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ దర్శి గడ్డకు బూచేపల్లి అనేది బ్రాండ్ అని అన్నారు. వైఎస్సార్ సీపీ కుటుంబానికి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు వీరవిధేయులని వారంటే జగనన్నకు ఎనలేని ప్రేమ ఉందన్నారు. చెవిరెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మలను గజమాలతో సన్మానించారు. మండల ఇన్‌చార్జి వెంకటరత్నం, నర్సింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీతా బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మ, నాగిరెడ్డి, వేముల పద్మావతిజానకి రామయ్య, జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, సర్పంచుల సంఘ మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, నాయకులు పాలడుగు చిరంజీవి, మేడం రమణారెడ్డి, మేకల వెంకటేశ్వరరెడ్డి, మేదర మెట్ల కోదండరామయ్య, అంబటి వెంకటేశ్వరరెడ్డి, సుబ్బయ్య, తాతపూడి శాంతకుమారి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి



చెవిరెడ్డి, వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలను సన్మానిస్తున్న తాళ్లూరు నాయకులు

తాళ్లూరు (ముండ్లమూరు): వైఎస్సార్ సీపీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. తాళ్లూరులో శుక్రవారం రాత్రి వైఎస్సార్ సీపీ కార్యకర్తల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ నమ్మిన ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొన్నారన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం ఢిల్లీ పెద్దల నుంచి అవహేళనలు, అవమానాలు, అడ్డంకులు తట్టుకుని ప్రజల కోసం నిలబడ్డ ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అని కొనియాడారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలంతా తనకు సమానమేనన్నారు. వారి కోసం తమ ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయన్నారు. తొలుత టీజేఆర్ సుధాకర్ బాబు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బూచేపల్లి శివప్రసాదరెడ్డిలను పరిచయం చేస్తూ జగనన్నకు నమ్మిన బంటులైన వీరిద్దరినీ గెలిపించాల్సిన బాధ్యత దర్శి ప్రజలపై ఉందన్నారు. అనంతరం బూచేపల్లి కుటుంబ సభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గజమాలతో సన్మానించారు. మండల ఇన్‌చార్జిలు మస్తాన్‌రెడ్డి, నరసింహారెడ్డి, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదనరెడ్డి, కోటా రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, నాయకులు దేవదానం, శాంసన్, జయరామిరెడ్డి, యలమందారెడ్డి, నాగమల్లేశ్వరరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన జగనన్న



గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న తాటిపర్తి

త్రిపురాంతకం: ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ముఖ్యమంత్రి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లిలో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం చేయగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా ప్రజలు పూలుచల్లి బాణసంచా కాలుస్తూ ర్యాలీ చేశారు. పెద్ద ఎత్తున పాల్గొన్న యువత, మహిళలు జగనన్నకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారని చంద్రశేఖర్ పేర్కొన్నాఉ. ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని తాటిపర్తి కోరారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఎస్.జయప్రకాష్, మండల పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య యాదవ్, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, సర్పంచ్ వెంకట తిరుమలయ్య, ఎంపీటీసీ ఏసేబు, మాజీ సర్పంచ్‌లు ఆవులయ్య, గురవయ్య, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు శాసం రంగబాబు, ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్, మహిళా కార్యదర్శి సరళ, యర్రగొండపాలెం సర్పంచ్ అరుణాబాయి, దూపాడు ఎంపీటీసీ శార, వైఎస్సార్ సీపీ నాయకులు కె. తిరుమలయ్య, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణరెడ్డి, డి.కోట సుబ్బారెడ్డి, భాస్కరరెడ్డి, శుక్రునాయక్, శ్రీనివాసరెడ్డి, గాలెయ్య, శంభిరెడ్డి, సుబ్బారావు, కన్నా, శ్రీను, గురవారెడ్డి, బాలకోటిరెడ్డి, బాలు పాల్గొన్నారు.